# జేపీసీ ఆధ్వర్యంలో సిద్ధవటం మండలంలో బంద్ ప్రశాంతం





సిద్ధవటం డిసెంబర్ 9 ప్రభాతవార్త

సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలు అన్నమయ్య జిల్లా రాయచోటిలో విలీనంపై సిద్ధవటం మండల జేపీసీ పిలుపుమేరకు స్వచ్ఛందంగా మంగళవారం ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాలు, బ్యాంకులు దుకాణాలు మూసివేసి సంపూర్ణ మద్దతు తెలిపారు సిద్ధవటం మండలం అన్నమయ్య జిల్లా, రాయచోటిలో విలీనం గెజిట్ నోటిఫికేషన్ పై పల్లె పల్లెకు ఉద్యమాలు ఊపందుకోనున్నాయి మండల కేంద్రమైన సిద్ధవటం,మాధవరం, ఉప్పరపల్లి, పార్వతీపురం, మహబూబ్ నగర్, భాకరాపేట తదితర ప్రాంతాల్లో జెసిపి సభ్యుల,మేరకు బంద్ ప్రశాంతంగా జరిగింది విద్యార్థులు ఉపాధ్యాయులు, స్వచ్ఛందంగా పాల్గొని నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మండల జేఏసీ సభ్యులు మాట్లాడుతూ సిద్ధవటం మండలాన్ని రాయచోటిలో విలీనంపై తల్లి నుండి, బిడ్డనువేరు చేసేట్లుగా కడపజిల్లానుండి అన్నమయ్య జిల్లా రాయచోటిలో విలినం చేయడం తగదని జేపీసీ పిలుపుమేరకు స్వచ్ఛందంగా వ్యాపారస్తులు, మేధావులు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు మూసివేసి సంపూర్ణ మద్దతు తెలపడం పట్ల సిద్ధవటం అన్నమయ్య జిల్లాలో విలీనంపై ప్రజల్లో పూర్తిగా వ్యతిరేక వస్తుందని కడప ప్రజలకు పెన్నా నది నుండిత్రాగునీరు అందిస్తున్నామని జిల్లా కేంద్రంగా పరిపాలన చేసిన సిద్ధవటం మండలాన్ని తిరిగి కడపలోవిలీనం చేసేంతవరకు మా ఉద్యమాలు కొనసాగుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ బండారు రాజగోపాలయ్య ఏపీ పంచాయతీ రాజ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య సింగిల్ విండో అధ్యక్షుడు దారపునేని దశరథనాయుడు మాజీ మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి మల్లు వెంకటసుబ్బారెడ్డి కాకర్ల భాస్కర్ రెడ్డి సర్పంచ్ ప్రతినిధులు భవనాసి ఓబులయ్య శ్రీనివాసులు రిటైర్డ్ ట్రెజరీ ఆఫీసర్ గాలి ఓబయ్య రిటైర్డ్ ఏఈ సుబ్రమణ్యం బీసీ సంఘం నాయకుడుగోనెపల్లి సిద్దయ్యఎం వెంకటేశ్వర్లు బాలుగారి వెంకటసుబ్బయ్య మహబూబ్ బాషా భవనాసి పవన్పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి

## వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డి



బద్వేల్ అర్బన్ డిసెంబర్ 09 ప్రభాతవార్త :

ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్న కూటమి ప్రభుత్వ దుర్మార్గ పాలనను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బద్వేలు నియోజకవర్గం యువ నాయకుడు మరియు రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి పత్రిక ప్రకటన ద్వారా తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలోని లక్షలాది పేద విద్యార్థులు కాలేజీ ఫీజులు చెల్లించలేక, సర్టిఫికెట్లు అందుకోలేక, తరగతులకు హాజరుకాలేక బాధలో ఉన్నా, కూటమి ప్రభుత్వం మాత్రం పేదల కష్టాలను ఏమాత్రం పట్టించుకోకుండా కొనసాగుతుండటమే కాకుండా, విద్యార్థి సమాజాన్ని పూర్తిగా నిరుత్సాహపరిచే విధంగా వ్యవహరిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదిన్నర కాలంలో రూ.2.66 లక్షల కోట్లు అప్పులు చేసుకున్న ప్రభుత్వం, విద్యార్థుల విద్య కోసం అత్యవసరంగా అవసరమైన రూ.7 వేల కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించలేకపోవడం వారి నిర్లక్ష్యం, విద్యార్థులపై ఉన్న అసహనం, పేదలపై ఉన్న క్రూర ధోరణి స్పష్టంగా చూపిస్తోందని ఆయన మండిపడ్డారు. తల్లిదండ్రులు ప్రతిరోజూ కళాశాలల ఎదుట ఎదుర్కొంటున్న అవమానాలు, వేధింపులు, ఒత్తిడులను ఈ ప్రభుత్వం చూడడానికే ఇష్టపడటం లేదన్నారు. విద్యార్థుల కోసం, వారి కుటుంబాల కోసం, వారి చదువుల కోసం పోరాడుతున్న వైయస్సార్సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు పానుగంటి చైతన్యను అక్రమంగా అరెస్టు చేసి జైలులో పెట్టడం కూటమి ప్రభుత్వ దుర్బుద్ధికి మరో నిదర్శనమని దేవసాని ఆదిత్య రెడ్డి గారు పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలనే డిమాండ్ ప్రజాస్వామ్యంలో సహజ హక్కు అని, విద్యార్థుల తరపున ప్రశ్నించినందుకు ఒక విద్యార్థి నేతను జైలుకు పంపడం ఈ ప్రభుత్వంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పూర్తిగా కనుమరుగైందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన వారిని వెంటనే టార్గెట్ చేసి, కేసులు పెట్టి, అర్ధరాత్రి అరెస్టులు చేసి జైలుకు పంపడం చంద్రబాబు నాయుడు నడుపుతున్న రెడ్ బుక్ రాజ్యాంగం యొక్క స్పష్టమైన రూపమని అన్నారు. చదువు కోసం తంటాలు పడుతున్న పేద విద్యార్థులు, సర్టిఫికెట్లు ఇవ్వకుండా కళాశాలలు వేధిస్తున్న సందర్భాలలో ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దుర్మార్గమని ఆదిత్య రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఆందోళన చెందుతున్నా ప్రభుత్వం మాత్రం విద్యార్థుల గళాన్ని అణచివేయడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి అవమానం అని చెప్పారు. శాంతియుతంగా నిరసన తెలిపిన వైయస్సార్సీపీ విద్యార్థి నాయకులను గూండాల్లా చూసి అరెస్టు చేసి జైలుకు పంపించడం ఈ కూటమి ప్రభుత్వ మనస్తత్వాన్ని స్పష్టంగా చూపిస్తోందని పేర్కొన్నారు. బెయిలబుల్ సెక్షన్లపై కేసులు ఉన్నప్పటికీ వారిని అక్రమంగా జైలులో పెట్టడం ప్రతీకార రాజకీయాలకు పరాకాష్ట అని అన్నారు వైయస్ జగన్ మీద లేదా వైయస్సార్సీపీ మీద ఉన్న కోపాన్ని, రాజకీయ అసహనాన్ని విద్యార్థులపై చూపటం అమానుషమని తీవ్రంగా ఖండిస్తూ, విద్యార్థులను శత్రువుల్లా చూడటం ఏ ప్రభుత్వాన్నీ నిలబెట్టలేదని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తు ఎవరూ బంధించలేరని, వారి హక్కులను దోచుకునే ప్రయత్నం ఎంత చేసినా ప్రజలు చూస్తూ మౌనంగా ఉండరని అన్నారు. అందుకే పానుగంటి చైతన్యను వెంటనే నిరపరాధిగా విడుదల చేయాలని, రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి న్యాయం దృష్టిలో పెట్టుకుని ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని దేవసాని ఆదిత్య రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు. విద్యార్థుల గొంతు వినిపించకుండా చేయాలనే ప్రభుత్వ కుట్ర ఎప్పటికీ సఫలం కాదని, విద్యార్థుల హక్కుల కోసం వైయస్సార్సీపీ పోరాటం మరింత బలంగా కొనసాగుతుందని ప్రకటించారు.

# సిద్ధవటాన్ని కడపలో కలపకపోతే ఉద్యమిస్తాం

సిద్ధవటం డిసెంబర్ 9 ప్రభాతవార్త

సిద్ధవటం మండలాన్ని అన్నమయ్య జిల్లాలో విలీనం చేసేందుకు గెజిట్ నోటిఫికేషన్ ప్రకటించడంపై దీనికి వ్యతిరేకిస్తున్నామని సిద్ధవటం మండలాన్ని యధావిధిగా కడపలో కలపకపోతే ఉద్యమిస్తామని జేపీసీ నేత చలపాటి చంద్ర, దేరంగుల శ్రీకాంత్ లు మంగళవారం డిమాండ్ చేశారు. మండలంలోని మాధవరం 1 పార్వతీపురం గ్రామంలోని శీతల గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జేపీసీ నేతలు ప్రజలు శాంతియుతంగా బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గతంలో సిద్ధవటం జిల్లా కేంద్రంగా ఉండేదన్నారు.అని వార్య కారణాలవల్ల జిల్లా కేంద్రాన్ని కడపకు తరలించారన్నారు. అప్పటి నుంచి 2009 వరకు సిద్ధవటం కడప జిల్లాలోనే ఉందన్నారు. రాజకీయ నాయకుల స్వార్థంతో రాజంపేట డివిజన్లోకి మార్చారన్నారు. 2002 వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ కడపజిల్లా లోకి మార్చారన్నారు. దీంతో ప్రజలు సంతోషంగా ఉన్నప్పటికీ టిడిపి ప్రభుత్వం మళ్లీ రాజంపేట నియోజకవర్గంలోకి విలీనం చేసే ప్రక్రియ చేపట్టడంతో సిద్ధవటం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ సందర్భంగా సిద్ధవటం మండలంలో బంద్ నిర్వహించి దుకాణాలు, పాఠశాలలు,పలు రకాల కార్యాలయాలు స్వచ్ఛందంగా మూసేశారన్నారు. సిద్ధవటం మనలాన్ని కడప జిల్లాలోనే యధావిధిగా కొనసాగించాలంటూ ప్రజలు,జేపీసీ నాయకులు డిమాండ్ చేశారు.అదే జరగకపోతే ఉద్యమిస్తామని జేపీసీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేపీసీ నేతలు శ్రీరామదాసు వెంకట్, అనిల్ కుమార్ రెడ్డి, నాయబ్ రసూల్, డాక్టర్ లక్ష్మీనారాయణ, పుత్తా సుధీర్ రాయల్, దాసరి వినోద్, పిచ్చయ్య, సుధా మురళి, పసుపులేటి రామకృష్ణ, సామల చెంగయ్య చీరాల సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ఎరువులు అమ్మకం

కురబలకోట డిసెంబరు 9 ప్రభాతవార్త.

కురబలకోట సింగిల్ విండో ద్వారా త్వరలో రైతులకు ఎరువులను విక్రయిస్తామని రెండో చైర్మన్ వై జయరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇప్పటికే విండో సిబ్బందికి అమ్మకాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. మండలంలోని ఆయా సీజన్లో వ్యవసాయానికి అవసరమైన ఎరువులను దిగుమతి చేసుకొని విండో దగ్గరే విక్రయించే ఏర్పాట్లు చేస్తామన్నారు. సింగిల్ విండ కార్యాలయం వద్ద గోడౌన్ నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. విండోకు సంబంధించిన కురబలకోట, ముదివేడు గ్రామాల్లోని నిరుపయోగమైన భవనాలను తొలగించి నూతనంగా అద్దె గదులను నిర్మిస్తామన్నారు.

# వైకాపాను బలోపేతం చేయాలి

దువ్వూరు, డిసెంబర్ 09, ప్రభాతవార్త:



మండలంలో వైకాపా పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని మైదుకూరు మాజీ శాసనసభ్యుడు ఎస్.రఘురామి రెడ్డి అన్నారు. మంగళవారం దువ్వూరు లోని ఫంక్షన్ హాల్లో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో గ్రామ కమిటీల ఏర్పాటు పూర్తి చేయాలని, ప్రతి పోలింగ్ బూత్ కు ఇన్చార్జిని నియమించాలని తెలిపారు. అలాగే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ఉద్యమాన్ని నియోజికవర్గంలో విజయవంతం చేశారని అందుకు గాను బుధవారం మైదుకూరులో మోటార్ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, రమనయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా గ్రామ కమిటీలు ఏర్పాటు..

వేంపల్లె: డిసెంబర్ 09 (ప్రభాత వార్త)



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి గ్రామ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు మండల జడ్పిటిసి మాచిరెడ్డి రవి కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి లు తెలిపారు. ఈ మేరకు వారు ముత్తుకూరు గ్రామంలో కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు మునీర్, పరిశీలకులు ఎల్లారెడ్డి, ముత్తుకూరు గ్రామస్తులు, వైయస్ఆర్ సీపీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

చిట్వేలి, డిసెంబర్ 9, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విద్యాశాఖ అధికారి ఈశ్వరయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.తాను మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల సమాజంలో చిన్న చూపు తగదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను అందిపుచ్చుకొని తమకు ఇష్టమైన రంగంలో రాణించాలన్నారు. ఉన్నత పాఠశాల హెచ్ఎం దుర్గ రాజు మాట్లాడుతూ వికలాంగుల్లో ప్రతిభకు కొదవలేదని, వారి అభిరుచిని గుర్తించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తే విజయం వారి సొంతమవుతుందని తెలిపారు. సీనియర్ ఉపాధ్యాయులు కామాటం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మేనరికపు వివాహాలు మానాలని, ప్రతి ఒక్కరిలోనూ ఏదో ఒక సృజనాత్మకత దాగి ఉంటుందని ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది అనేక రంగాలలో రాణిస్తున్నారని, వారిని ప్రేరణగా తీసుకుని గొప్ప స్థాయికి రావాలని దివ్యాంగుల విద్యార్థులకు తెలిపారు. పిల్లలకు క్యారి బాక్సులు దాత మహేశ్వరి అందించారు. కార్యక్రమంలో భవిత కేంద్రం అధ్యాపకులు వెంకటసుబ్బయ్య, శిరీష, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్పిలు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అవినీతికి అంతమెప్పుడు ?

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 9 ప్రభాత వార్త



దేశాన్ని పట్టి పీడిస్తున్న పెద్ద సమస్య అవినీతి, దీనికి అంతమెప్పుడని పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.మురళీమోహన్ రాజు పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రొద్దుటూరు రామేశ్వరంలోని ఎస్.పి.సి.ఎన్.మున్సిపల్ ఉన్నత పాఠశాల నందు అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వకృత్వ పోటీలు నిర్వహించి, పోటీలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా మురళీమోహన్ రాజు మాట్లాడుతూ అవినీతి ప్రపంచ దేశాలన్నిటినీ ప్రభావితం చేస్తున్న ఒక సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్య. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థల్ని బలహీనపరుస్తుందని వివరించారు. ప్రాధ్యానోపాధ్యాయులు సత్య బాబు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ, చట్టాల అమలు, పాలనా రంగంలో నిర్ణయాలను ప్రభావితం చేసి, ప్రజాస్వామ్య సంస్థల పునాదుల్ని ఈ అవినీతి బలహీన పరుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఐటీలో వన్డే సెమినార్

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 9, ప్రభాతవార్త:



సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జువారి సిమెంటు ఇండస్ట్రీస్ వారి సహకారంతో 9వ తేదీ సిమెంటు ఇట్స్ సస్టైనబులిటీ అనే అంశంపై బీటెక్ సివిల్ విద్యార్థులకు వన్డే సెమినార్ నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పాండురంగన్‌రవి తెలిపారు. సెమినార్లో భాగంగా జువారి సిమెంట్స్ లిమిటెడ్ ఏపీ తెలంగాణ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎం.మురళీకృష్ణ సిమెంటు మ్యానుఫ్యాక్చరింగ్ లేటెస్ట్ టెక్నాలజీ మరియు అడ్వాన్స్ స్ట్రక్చరల్ ఇన్ సివిల్ ఇంజినీరింగ్ యాక్టివిటీస్ తదితర విషయాలను వివరంగా తెలిపారని సివిల్ హెచ్ఓడీ డా.చిన్న సురేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి సెమినార్ల ద్వారా విద్యార్థులకు ప్రయోజనంకలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వర్‌రెడ్డి, సివిల్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలు ఇంటి పన్ను త్వరితగదనే చెల్లించాలి

లక్కిరెడ్డిపల్లి ; డిసెంబరు 09, ప్రభాతవార్త

మండలంలోని లక్కిరెడ్డిపల్లి పంచాయతీలోని ప్రజలందరూ సహకరించి ఇంటి పన్ను త్వరిత గతిన చెల్లించాలని ఈవో పి ఆర్ డి ఉషారాణి ఒక ప్రకటనలో తెలిపారు ప్రతి ఇంటి యజమాని తన ఇంటి నెంబరు సెల్ఫోన్లో జనరేటర్ అవుతుందని ప్రతి ఒక్కరూ జనరేటర్ అవుతోందని ఇంటి యజమాని సెల్ ఫోన్లకే ఇంటి పన్నులు చెల్లించవచ్చన్నారు ప్రజలు దీనిని సహకరించాలన్నారు ఇంటిపని చెల్లించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆమె సూచించారు

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి

## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగినేని గోవిందు



మదనపల్లె, డిసెంబర్ 9 ప్రభాతవార్త :

వాల్మీకి బోయలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని రాష్ట్ర వాల్మీకి బోయ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నాగినేని గోవిందు తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గిరిజనల రిజర్వేషన్ల విషయంలో ఏ జాతికి లేని అశాస్త్రియమైన నిబంధన వాల్మీకి బోయల రిజర్వేషన్లలో మాత్రమే ఎందుకని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని అనుసరించి ఆదునీకరణ వెంటనే చేయాలని డిమాడ్ చేశారు. 28 రాష్ట్రాల్లో వాల్మీకి బోయలు ఎస్సీ, ఎస్టిలుగా కొనసాగుతున్నారని, ఆంధ్రప్రదేశ్లో మాత్రం బిసిఎలుగా కొనసాగుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రాంతీయ వ్యత్యాసాలు తొలగించి కూటమి ప్రభుత్వం ఒకేజాతి, ఒకే రిజర్వేషన్ ఎస్టి రిజర్వేషన్ కల్పించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాల్మీకి బోయల సమస్యలను గుర్తించాలన్నారు.

# ప్రభుత్వ స్థలంలో చెట్టు నరికారని ఫిర్యాదు

తంబళ్లపల్లె డిసెంబర్ 9 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండలం కుక్క రాజు పల్లె పంచాయతీలో రోడ్డు పక్కన ప్రభుత్వ స్థలంలోని చెట్టును ఓ వ్యక్తి నరికేశాడని గ్రామస్తులు మంగళవారం తాసిల్దార్ శ్రీనివాసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం రాత్రి రోడ్డు పక్కన జనాలకు నీడను ఇచ్చే చెట్టును ఓ వ్యక్తి నరికేశాడని అతనిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తాసిల్దార్ శ్రీనివాసులతో పాటు తంబళ్లపల్లె పోలీస్స్టేషన్లో సైతం ఫిర్యాదు చేశారు. తాసిల్దార్ వెంటనే స్పందించి సంబంధిత వీఆర్ఓ చేత విచారణ చేయించి అతనిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు.

# శవమై తేలిన అదృశ్యమైన వ్యక్తి

పీలేరు, డిసెంబరు 9 ప్రభాతవార్త:

ఈ నెల 5వ తేదీన అదృశ్యమైన ఓ వ్యక్తి శవమై తేలిన సంఘటన మంగళవారం పీలేరులో వెలుగు చూసింది. పీలేరు పోలీసుల కథనం మేరకు పీలేరు పట్టణం కోటపల్లెకు చెందిన బి.ఆనంద(40) ఈ నెల 5వ తేదీ నుంచి కనిపించకుండా పోయాడు. రెండు రోజులుగా వెతికిన అతని భార్య బి.రాధ, అతను కనిపించడం లేదని ఈ నెల 7న పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు ఆనంద్ కోసం గాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం తిరుపతి మార్గంలోని జీవన్ చెరువులో శవమై తేలియాడుతున్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఆ శవాన్ని గమనించిన పోలీసులు, కుటుంబసభ్యులు, స్థానికులు అది ఆనంద్‌దిగా నిర్ధారించారు. పోలీసులు ఆనంద్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతని మృతికి గల కారణాలను విచారిస్తున్నారు.

# 10వ తరగతి మాదిరి ప్రశ్న పత్రాలు ఆవిష్కరణ

పీలేరు డిసెంబర్ 9 ప్రభాతవార్త:

యుటిఎఫ్ పీలేరు మండల శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి మోడల్ టెస్ట్ పేపర్‌ను ఆవిష్కరించారు. మంగళవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం ఆవరణంలో మదనపల్లి డివైఈవో వై. లోకేశ్వర్ రెడ్డి చేతులు మీదుగా వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ప్రతిసంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు ఉచితంగా వీటిని పంపిణీ చేయడం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎస్. శివారెడ్డి, జిల్లా కార్యదర్శి ఏ. అక్రం బాష, మండల గౌరవాధ్యక్షులు కె. రెడ్డప్ప, అధ్యక్షులు ఏ. విశ్వనాథ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. సుధాకర్, జి. భాస్కర్, కిషోర్ కుమార్ రెడ్డి, మస్తాన్, కృష్ణమూర్తి, శెట్టి సుబ్రహ్మణ్యం, కేకే ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు

కలికిరి / పీలేరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త::



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నియోజకవర్గం కలికిరి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యుత్ శాఖ పీలేరు డివిజన్ ఎక్సిక్యూటివ్ ఇంజినీర్ చంద్రశేఖర్ రెడ్డి జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహించారు. పీలేరు డివిజన్‌లోని పలు పాఠశాలల నుంచి 200 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. వీరికి ఇంధన పొదుపు పై క్విజ్, ఉపన్యాసం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డిపిఇ దామోదర్, డి ఈ ఈ అమీర్ భాషా, ఎంఈఓలు సురేష్ కుమార్, నాగార్జున, వాల్మీకిపురం ఎంపిడిఓ మనోహర్ రాజు, పాఠశాల ప్రిన్సిపాల్ సోమశేఖర్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఎ ఈ లు ముజీబుర్ రెహమాన్, ఖాదర్ ఇలాహి, రామ మూర్తి, రాజశేఖర్, వర ప్రసాద్, జే ఈ లు అరుణ్, గోవర్ధన్, జాకీర్ హుస్సేన్, అరుణ్ లైన్ ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇస్తిమా వేడుకల అనుమతికి వినతి

రామసముద్రం డిసెంబర్ 9 ప్రభాతవార్త

మండల కేంద్రంలో నూతన సంవత్సరం జనవరి 7,8 న జరగబోయే ఇస్తిమా వేడుకల నిర్వహణకు అనుమతి మంజూరు చేయాలని మంగళవారం ఎస్సై పి.దిలీప్ కుమార్ కు ముత్వల్లి సిరాజ్ బాషా, మహబూబ్ బాషా, ముస్లిం సోదరులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొని వేడుకలు అన్ని నియమ నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా నిర్వహించ నున్నట్లు తెలిపారు.మతపెద్దలతో ఎస్సై మాట్లాడుతూ పోలీస్ శాఖ సూచనలకు పూర్తిసహకారం అందిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్సై దిలీప్ కుమార్, సిరాజ్ బాషా, మహ బూబ్ బాషా, మతపెద్దలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాగ్రత్తలు తీసుకోవాలి.

మైదుకూరు, డిసెంబర్ 09, ప్రభాతవార్త:

చైల్డ్ సెక్సువల్ అబ్యూస్ ప్రోగ్రామ్ మండల లెవెల్ ట్రైనింగ్ లో భాగంగా టి ఓ టి లు శిల్ప క్లినికల్ సైకాజిస్ట్, పి. భాస్కర్ పి ఎస్ డబ్ల్యూ మైదుకూరు సామజిక ఆరోగ్య కేంద్రం నందు ప్రోగ్రామ్ గురించి వివరించారు. ఇందులో భాగంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ మల్లేష్ అధ్వర్యం లో చిన్నారుల పై జరిగే అఘాత్యాలకి గురి కాకుండా ఎలాంటి జాగ్రత్త లు తీసుకోవాలని వివరించారు. బాధిత పిల్లలకు ఏవిధంగా అండగా నిలువాలని సూచనలు ఇచ్చారు. సహాయం కోసం చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ఇంపార్టెంట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, ఐసిడిఎస్ , సిహెచ్ఓలు హెల్త్ డిపార్ట్మెంట్ మరియు మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

# 12న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కలికిరి, డిసెంబరు 9, ప్రభాతవార్త:

కలికిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 12వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో భానుమూర్తిరావు తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

# బాధిత కుటుంబానికి బీమా చెక్కు

పెండ్లిమర్రి, డిసెంబరు 9, ప్రభాతవార్త:



గ్రామానికి చెందిన కర్నాటి వెంకటరెడ్డి స్థానిక ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు నందు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన వ్యక్తిగత ప్రమాద బీమా బ్యాంకు ఖాతా కలిగి ఉన్నారు. ఈ మధ్య జరిగిన ప్రమాదంలో ఆ వ్యక్తి చనిపోయారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో మేనేజర్ ఝాన్సి రాణి మృతి చెందిన కర్నాటి వెంకటరెడ్డి భార్య కర్నాటి చంద్రావతికి రూ.2లక్షలు చెక్కు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రతి బ్యాంకు ఖాతాదారులు ప్రధానమంత్రి సురక్ష బీమా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకంలో చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విడ్స్ సీఎఫ్ఎల్ క్లస్టర్ కోఆర్డినేటర్ హరికృష్ణ, కౌన్సిలర్ ఓబులేసు, ధనాంజనేయులు, సాంబశివుడు, వెలుగు సీసీ లక్ష్మీదేవి, ఏవో ఎ.ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ ఈశ్వరీదేవి ఆరాధన మహోత్సవములు

బ్రహ్మంగారి మఠం డిసెంబర్ 09 ప్రభాతవార్త





జగన్మాత శ్రీ ఈశ్వరి మహాదేవి అమ్మవారి ఆరాధన మహోత్సవములు ఈ నెల 11 వ తేదీ నుండి 16 వ తేదీవరకు మఠాధిపతులు శ్రీ వీర శివకుమార్ స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ ఈశ్వరి మహాదేవి పవిత్ర దినమైన మార్గశిర బహుళ నవమి నాడు సజీవ సమాధి నిష్ఠ వహించిన దివ్య సన్నిధి యగు కందిమల్లయపుర శ్రీ ఈశ్వరి దేవ మఠం నందు భక్త జన ద్రవ్య సహాయముతో ప్రతి సంవత్సరం ఆరాధన గురు పూజ మహోత్సవములు,అన్నదాన నిత్య నైమిత్తికాది కార్యక్రమములు జరుగును. శనివారం 13 వ తేదీన శ్రీ ఈశ్వరి మాతా 236 ఆరాధన గురుపూజ మహోత్సవములకు భక్తజనులెల్లరు విచ్చేసి శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారి ఆశీస్సులు పొందాలని మఠాధిపతులు వీర శివకుమార్ స్వామి వారు తెలిపారు.

# పాతపడిన ఆరోగ్య ఉపకేంద్రం పరిశీలన

బ్రహ్మంగారిమఠం డిసెంబర్ 9 ప్రభాతవార్త



మండలంలో పిహెచ్‌సి పరిధిలోని మల్లేపల్లెలో పాతబడిన ఆరోగ్య ఉపకేంద్ర స్థలము ఇతరులు ఆక్రమించకుండా చుట్టూ కంచె ఏర్పాటు చేయునిమిత్తమై, స్థల విస్తీర్ణం, కొలత ఫినిషింగ్ పై స్థానిక నాయకులతో మాట్లాడి, అక్కడ ఉన్న బంకుల యజమానులకు బంకులను తొలగించమని ఆదేశించడం అయినది. రెండు రోజుల్లో కంచె ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఇందులో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి,మల్లేపల్లి సర్పంచ్ భర్త నారాయణ, నాగయ్య సూర్యనారాయణ ,వైద్యాధికారి డాక్టర్ సంపత్ కుమార్,సిహెచ్ఓ సాంబశివారెడ్డి, సూపర్వైజర్ పుష్పరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండ సీఎం రిలీఫ్ ఫండ్

పులివెందుల డిసెంబర్ 9 ప్రభాత వార్త :



పేదలకు అండ సీఎం రిలీఫ్ ఫండ్ అని టీటీపీ హెచ్ఎల్సీ చైర్మెన్ మారెడ్డి జోగిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణం లోని స్థానిక టీడీపీ కార్యాలయం నందు లబ్దిదారు లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను టీటీపీ హెచ్ఎల్సీ చైర్మెన్ మారెడ్డి జోగిరెడ్డి అందించారు. నియోజకవర్గంలోని 34 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 14,76,912 (పద్నాలుగు లక్షల డెబ్బై ఆరు వేల తొమ్మిది వందల పన్నెండు రూపాయలు) విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్నారన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో, బిటెక్ రవి కృషితో నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సాయం అందుతోందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఈ మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో ట్రాఫిక్ రద్దీ ఉధృతి

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణంలో ట్రాఫిక్ పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. ముఖ్యంగా బివిఎస్ థియేటర్, పాత బస్టాండ్, అన్వర్ థియేటర్ ప్రాంతాల్లో వాహనాల రద్దీ తీవ్ర ఇబ్బందులకు దారితీస్తోంది. ప్రతిరోజు సాయంత్రం 4. గంటల సమయంలో బీవీస్ థియేటర్ దగ్గర భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనదారులు ఆగిపోయే పరిస్థితి వచ్చింది. బస్సులు ఒకేసారి స్టాండ్ వద్ద నిలిపివేయడం, బస్సుల పక్కనే ఆటోలను అడ్డం పెట్టడం కారణంగా పూర్తి రహదారి నిర్బంధమై ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. అదేవిధంగా త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కూడలిలో సిగ్నల్ లేకపోవడం మదూరు రోడ్, కొర్రపాడు రోడ్, బస్టాండ్ వైపు వెళ్తున్న వాహనదారులను పూర్తిగా గందరగోళానికి గురిచేస్తోంది. అన్వర్ థియేటర్ వద్ద కూడా ఎప్పుడూ ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా ఉండడం ప్రజలలో ఆందోళనకు కారణమవుతోంది. ఈ సమస్యపై వెంటనే ట్రాఫిక్ పోలీసులు స్పందించాలని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రతినిధులు, ట్రాఫిక్ సమస్యలను వెంటనే పరిష్కరించి మూడు కీలక సెంటర్లలో ట్రాఫిక్ కానిస్టేబుల్ విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ట్రాఫిక్ పోలీస్ ఎస్సై భాస్కర్ కు వినతిపత్రం అందజేశారు.

# డ్వాక్రా లోన్ కట్టలేదని సెల్ టవర్ ఎక్కిన మహిళ

నిమ్మనపల్లి డిసెంబర్ 9 ప్రభాతవార్త

నిమ్మనపల్లి మండలంలో మంగళవారం ఓ మహిళ డ్వాక్రా గ్రూపులో డబ్బు తీసుకుని తిరిగి కట్టలేదని ఓ మహిళ మంగళవారం సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నంకు పాల్పడటం కలకలం రేపుతోంది. ఘటనపై వివరాలు.. నిమ్మనపల్లె కు చెందిన షేక్ ఫర్జాన స్థానిక ఉర్దూ స్కూల్ లో మధ్యాహ్నం స్కూల్ పిల్లలకు వంట చేస్తూ జీవిస్తుంది. సంవత్సరం క్రితం డ్వాక్రా గ్రూపు లో సభ్యురాలుగా ఉన్నందువలన ఒక లక్ష లోన్ గా తీసుకుంది. ఆ డబ్బు డబ్బును నిమ్మనపల్లికి చెందిన డ్రైవర్‌కు ఇవ్వడంతో అతను గత ఎనిమిది నెలలుగా ఆమెకు డబ్బు చెల్లించక పోవడంతో గ్రూప్‌లో డబ్బులు చెల్లించలేదని గ్రూపు సభ్యులు అందరూ ఆమె ఇంటి వద్దకు వెళ్లి గ్రూపు డబ్బులు చెల్లిం చాలని ఒత్తిడి తేవడంతో ఆమె మనస్థాపానికి గురై చనిపోవాలని ఉద్దేశంతో నిమ్మనపల్లి సాయిబాబా గుడి వద్ద ఉన్నటువంటి సెల్ టవర్ పైకి ఎక్కంది. పోలీసులు ఆమెని సెల్ టవర్ పై నుండి కిందకి దించి విచారిస్తున్నారు.

# "పోలీస్ కళాజాగృతి బృందం" నాటక ప్రదర్శన

పులివెందుల డిసెంబర్ 9, ప్రభాత వార్త :

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం లయోలా డిగ్రీ కాలేజ్ పులివెందులలో "పోలీస్ కళాజాగృతి బృందం" ఇన్‌చార్జ్ జి.నరసరామ్ మరియు టీమ్ చే ఖిఓయువతా... మేలుకోఖిఖి నాటక ప్రదర్శన ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా పులివెందుల ఏఎస్ఐ వర్మ మాట్లాడుతూ నేటి సమాజంలో యువత "డ్రగ్స్"కు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా వుంటూ మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నేరవేర్చాలని హితువు పలికారు. మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972కి కాల్ చేసి తెలియజే యాలన్నారు.కాలేజ్ ప్రిన్సిపాల్ జోజిరెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల ప్రజలకు వచ్చే ఆరోగ్య సమస్యలు, సమాజంలోని రుగ్మతలు వాటివలన కలిగే అనర్థాల గురించి వివరిం చారు. కార్యక్రమంలో ఎస్బి హెచ్‌సి మస్తాన్, బృంద సభ్యులు సుశీల, మేషక్ బాబు, ఉదయ్ కుమార్, శ్రీరామ్ కుమార్, మధుసూ దన్, కరుణాకర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వన చిన్నప్ప, అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాలలో రబీ పోలం పిలుస్తోంది

మైదుకూరు, డిసెంబర్ 09, ప్రభాతవార్త:



మండలం నంద్యాలంపేట పరిధిలోని వరదాయపల్లె, యన్. కొత్తపల్లె గ్రామాలలో రబీ పోలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బాలగంగాధర్‌రెడ్డి నిర్వహించారు. అందులో భాగంగా వరి పంటలో ఉన్న సమస్యలు, గ్రామాల్లో సాగు చేసిన పంటల స్థితిగతుల గురించి చర్చించారు. అలాగే రబీ సీజన్ కి సంబంధించి క్రాప్ ఇన్సూరెన్స్, పంట నమోదు గురించి రైతులతో చర్చించి ప్రభుత్వం ద్వారా వచ్చే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల గురించి అర్హులు, అనర్హులు ఎలా అనే దాని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఇ.బాల గంగాధర్‌రెడ్డి, సెరికల్చర్ అధికారి గుర్రప్ప, వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## భౌతికకాయానికి నివాళి

చిన్నమండెం డిసెంబర్ 9 ప్రబాతవార్త:



మండలం కేంద్రంలోని చిన్ననర్సిపల్లి రోడ్డులో నివాసం ఉంటున్న సుదర్శన్ బాబు మాతృమూర్తి నాగరత్నమ్మ (65) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందడంతో మంత్రి మండిపల్లి రామప్రసాద్ రెడ్డి మేనల్లుడు టీడీపీ యువ నాయకుడు మోర్యరెడ్డి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఆయనతో పాటు మండల టీడీపీ అధ్యక్షుడు మూగి రెడ్డప్ప, అక్రమ్‌ఖాన్మ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 09, ప్రభాతవార్త



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని మలేరియా సభ్యులు ఆఫీసర్ జయ రామయ్య పేర్కొన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లి కమ్యూనిటీ ఆసుపత్రిలో 06 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న అసిస్టెంట్లతో సీజనల్ వ్యాధులపై నియంత్రణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో లార్వా, జ్వరాలు సర్వేలను నిర్దేశించిన ప్రకారం నిర్వహించాలని జ్వరపు కేసులను గుర్తించి వారి నుండి రక్త నమూనాలను సేకరించాలన్నారు. దోమల వలన విష జ్వరాలు డెంగ్యూ మలేరియా ప్రభులే అవకాశాలున్నాయని వీటిని నియంత్రించేందుకు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం మలేరియాకు సంబంధించిన పోస్టులను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం

లక్కిరెడ్డిపల్లి ; డిసెంబర్ 09 , ప్రభాతవార్త



ప్రజా సమస్యలు పరిష్కారం కోసమే ప్రభుత్వం పని చేస్తుందని మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదన్మోహన్ పేర్కొన్నారు. పల్లెబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం దిన్నెపాడు పంచాయతీలోని నరసింహరాజుగారి పల్లి, పరతరెడ్డిగారిపల్లి, బెస్తపల్లి, కిన్నెపాడు గ్రామాలలో పర్యటించి ప్రజా సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. మదన్‌మోహన్‌కు బెస్తపల్లిలో హరిజనవాడ వీదిలైట్లు, సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని వినతలను సమర్పించారు. ఈ సందర్భంగా మదనమోహన్ మాట్లాడుతూ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శంకరపు జయరాం లకిరెడ్డిపల్లి సింగల్ విండో అధ్యక్షుడు వీరబల్లి లక్ష్మీరాజు చెరువు అధ్యక్షుడు మోహన్ రెడ్డి దళిత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులేసు టిడిపి నాయకులు ఓబులేసు సంజీవరాజు వెంకటరమణ హనుమంతు రామాంజనేయులు గంగరాజు సురేంద్ర రాజు వీరయ్య సీఎం రాజు వెంకటరామ రాజు సింగిల్ బిల్డ్ అద్యక్షుడు దేవేందర్ రెడ్డి సర్పంచ్ లక్ష్మీనారాయణ బాల రెడ్డి యాదవ్ కొండల టిడిపి యూత్ ప్రెసిడెంట్ పకీరయ్య పాల్గొన్నారు.

## కొత్తపల్లె గ్రామంలో టీడీపీ శ్రేణులతో సమావేశం

చిన్నమండెం డిశంబర్ 9 ప్రభాతవార్త:



మంత్రి మండిపల్లి, వారి సోదరులు లక్ష్మీప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు మూగి రెడ్డెప్ప ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అధికారులు, టీడీపీ గ్రామ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, గ్రామ కమిటీ నాయకులు, టీడీపీ నాయకులు, గ్రామ స్థాయి టీడీపీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. గ్రామాలలో డ్రైనేజీ మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అదే విధంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేసి హౌసింగ్ ద్వారా ఇంటి నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేసేలా అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల్ జనరల్ సెక్రటరీ చెన్నకృష్ణ రెడ్డి, మండల్ సెక్రటరీ కాదర్భాష, అశోక్, రెడ్డెప్ప డీలీర్ సడెవరెడ్డి, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత దంత పరీక్షలు

సుండుపల్లె, డిసెంబర్ 09,ప్రభాతవార్త :

మండల కేంద్రమైన సుండుపల్లె ప్రాథమిక మోడల్ తెలుగు పాఠశాల విద్యార్థులకు ఉచిత దంత పరీక్షల శిబిరం నిర్వహిస్తున్నట్లు మానవతా స్వచ్ఛంద సంస్థ చేర్మెన్ గంగిరెడ్డి, అధక్ష్య కార్యదర్శులు లక్ష్మయ్య నాయుడు, అమ్మునా యక్ లు తెలిపారు. బుధవారం సుండుపల్లె వైశ్య బజారులో వున్న శ్రీస్కంద దంత వైద్యశాల డాక్టర్ ఉదయకాంత్ మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహణకు ముందుకు వచ్చారని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో మానవతా సంస్థ కార్యవర్గ ప్రతినిధు లు, సభ్యులందరూ పాల్గొనాలన్నారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ఎడ్యుకేషన్ డిసెంబర్ 9 ప్రభాతవార్త :




అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏఐఎస్‌బి 3వ రాష్ట్ర మహాసభలు అనంతపురం నగర వేదికగా డిసెంబర్ 10,11 తేదీలలో జరగనున్నట్లు ఈ మహాసభలను విద్యార్థులు యువకులు, విద్యావంతులు మేధావులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా ఉపాధ్యక్షులు అఖిల్ పిలుపునిచ్చారు. జిల్లా ఉపాధ్యక్షులు అఖిల్ మాట్లాడుతూ సమాజంలో విద్యార్థి సంఘాల పాత్ర చాలా కీలకమైనదని, విద్యారంగ సమస్యల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల పట్ల విద్యార్థి సంఘాల పోరాటాలు స్ఫూర్తిదాయకమన్నారు. 3వ రాష్ట్ర మహాసభలలో పాల్గొని జయప్రదం చేయాల నాయకులు గురయ్య, సుమంత్,బాషా, మహేంద్ర గౌడ్ తదితరులు కోరారు.

## దోమల నివారణ కోసం ఫాగింగ్

కడప కార్పొరేషన్ డిసెంబర్ 9 ప్రభాతవార్త:

నగరంలో 28వ డివిజన్ దోమల నివారణ కోసం, కాలువల పరిశుభ్రత కోసం టిడిపి యువ నాయకులు అబ్దుల్లా శ్రీకరం చుట్టారు. కాలువలలో, నిల్వ ఉన్న మురికి నీటిలలో ఫాగింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్లో పరిశుభ్రంగా ఉండేందుకు పారిశుద్ధ్య కార్మికులతో కలిసి పనిచేయడం జరిగిందన్నారు. టిడిపి నాయకులు కమల్, మాలిక్, పాల్గొన్నారు.

## సివిల్ ఇంజనీర్‌కు గాయాలు

మదనపల్లె క్రైమ్ డిసెంబర్ 9 ప్రభాతవార్త

ద్విచక్ర వాహనంలో వెళ్తున్న సివిల్ ఇంజనీర్‌ను వాహనం ఢీకొనడంతో గాయపడ్డాడు. ఈ సంఘటన మంగళవారం గుర్రంకొండ మండలంలో జరిగింది. బాధితుని కుటుంబ సభ్యుల కథనం మేరకు కలకడ మండలం, కోన పంచాయతీ ఎల్లంగుడిబండకు చెందిన వినయ్‌కుమార్ సివిల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. మదనపల్లెలో నిర్మిస్తున్న భవనాలను పర్యవేక్షించేందుకు ద్విచక్ర వాహనంలో మదనపల్లె కు బయలుదేరాడు. ఇదే క్రమంలో మదనపల్లె కు చెందిన వాహనం కడపకు వైపు వెళుతుండగా మార్గమధ్యంలోని గుర్రంకొండ మండలం సూరప్పగారిపల్లె వద్ద ఢీకొంది. ఈ ప్రమాదంలో సివిల్ ఇంజనీర్ వినయ్ కుమార్ గాయపడ్డాడు. బాధితున్ని 108లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రిఫర్ చేశారు. పోలీసులు విచారణ చేస్తున్నారు.

## కార్యాలయ ఏర్పాటుకు భవనం పరిశీలన

మదనపల్లె క్రైమ్ డిసెంబర్ 9 ప్రభాతవార్త



మదనపల్లె జిల్లా ఎస్పీ కార్యాలయం ఏర్పాటుకు మదనపల్లెలో పలుచోట్ల భవనాలను పరిశీలించి, ఎంపికకోసం అన్వేషిస్తున్నామని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. ఎస్పీ భవన ఎంపిక కోసం మదనపల్లెకు వచ్చిన ఎస్పీ ధీరజ్ కునుబిల్లి డిఎస్పీ మహేంద్ర, సీఐ మహ్మద్ రఫీ, ఆర్ఐ బాలస్వామి లతో కలిసి స్థానికంగా ఉన్న పలు ప్రభుత్వ, మిషనరీ భవనాలను పరిశీలించారు. నిమ్మనపల్లె రోడ్డులో ఉన్న జీఎంఆర్ పాలిటెక్నిక్ భవనాలు, సిఎస్ఐ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల భవనాలు, మదనపల్లె బిటీ కళాశాల భవనాలు, రేస్ కళాశాల భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ జనవరి 1 నుంచి జిల్లా అమలు కానున్న నేపథ్యంలో ఎస్పీ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనాన్ని ఎంపిక చేస్తున్నామని స్పష్టం చేశారు. త్వరలోనే ఎస్పీ కార్యాలయంలో ఉన్న అన్ని వింగులు నిర్వహించేందుకు అనువైన భవనాన్ని ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు.

## ఐకమత్యంతో స్థానిక సంస్థల్లో విజయకేతనం

తంబళ్లపల్లె. డిసెంబర్ 9 ప్రభాతవార్త ః



మండలంలో నాయకుల ఐకమత్యంతో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులతో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయాలని రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చిన్నబాబు ఉత్తేజపరిచారు. మంగళవారం కుక్క రాజు పల్లెలో గ్రామ కమిటీ అధ్యక్షుడు బాబ్ జాన్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో కార్యకర్తలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరామ్ చిన్నబాబు గత ఎన్నికలలో పోలింగ్ బూతులలో ఓటింగ్ శాతంపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె టిడిపికి కంచుకోటని గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందినా నైతిక విజయం కూటమి దేనని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి, కూటమి నాయకుల ఐకమత్యంతో ఘన విజయం సాధించి వైకాపాను మట్టి కరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మండెం ప్రభాకర్, మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, టిడిపి రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు బాబ్ జాన్,మదనమోహన్, శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీరాములు, ఆదినారాయణ రెడ్డి, ఖాదర్ బాషా, కోటకొండ రాజేష్, చిన్న రెడ్డప్ప, క్లస్టర్ ఇంచార్జ్ కాలా నారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులో జరిగిన అవినీతి మాటేమిటి

ప్రొద్దుటూరు డిసెంబర్ 9 ప్రభాతవార్త




వైసిపి పాలకమండలి ఆధ్వర్యంలో ప్రారంభమైన మున్సిపల్ పెట్రోల్ బంక్ లో జరిగిన అవినీతిపై సమాధానం చెప్పాలని టిడిపి పట్టణ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ కోరారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో ప్రొద్దుటూరు 3 టౌన్ పోలీసు స్టేషను ప్రక్కన మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశారని, అందులో ప్రస్తుతం అవకతవకలు జరిగాయని సమాచారం అందిందని, అవినీతి జరిగిన సొమ్ము మున్సిపల్ ఖజానాకు చేరిందా లేదా ఎవరి జోబులోకైనా వెళ్లిందా సమాధానం చెప్పాలన్నారు. ఈ పెట్రోల్ బంక్ వైసిపి హయాంలోనే ఏర్పాటు చేశారని, పాలకవర్గం కూడా వైసిపిదేనని, ఎమ్మెల్యేగా రాచమల్లు వుండేవారని, ఈ తరుణంలో ఈ మొత్తం ఎవరికి చేరిందో తెలపాలన్నారు. పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి నల్లబోతుల నాగరాజు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సీజన్ కు ఒక దేవుడిని పూజిస్తారని, ఆయన చేసే ప్రమాణాలకు దేవుళ్ల సైతం భయాందోళనలకు గురయ్యే పరిస్తితి ఏర్పడిందన్నారు. మున్సిపల్ పెట్రోల్ బంక్ స్వలాభం కోసం ఏర్పాటు చేసుకున్నారని, అదేవిధంగా సిరిపురి కాంప్లెక్స్‌లో రూములు వారి అనూనయులకే కేటాయించారని విమర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను ఓడించి ప్రొద్దుటూరు ప్రజలు వీరికి మరోసారి బుద్ది చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ ఛైర్మన్ బొగ్గుల వెంకట సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు బాబు తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్‌లో ఓటింగ్ శాతం పరిశీలన

పెద్దమండెం డిసెంబర్ 9 ప్రభాతవార్త



మండలంలోని 17 పంచాయతీలలో బూత్ లెవెల్‌లో 2024 ఎన్నికల్లో ఎన్ని ఓట్లు పడ్డాయో ఓటింగ్ శాతం ఏ బూత్ లో తగ్గిందో వాటిని పరిశీలించడానికి మంగళవారం రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చిన్న బాబు రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి రాటకొండ మధుబాబు రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడు వాల్మీకి బోయ కార్పొరేషన్ డెవలప్మెంట్ మండెం ప్రభాకర్ మదనపల్లె వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గంగారపు నవీన్ చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఏఏ బూత్ లెవెల్ లో తెలుగుదేశం పార్టీకి తక్కువ శాతం ఓట్లు నమోదు అయ్యాయో వాటిపై తెలుగుదేశం పార్టీ నాయకులు క్లస్టర్ ఇంచార్జిలు గ్రామ అధ్యక్షులు భూతి ఇన్చార్జిలో ఏజెంట్లు ప్రత్యేక దృష్టి పెట్టి పార్టీ ని బలోపేతం చేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షుడు జిట్టా రమణ ఉపాధ్యక్షుడు నారా శ్రీనివాసులు మైసూరు శ్రీనివాసులు చిన్న రెడ్డి భాష ఏపీ ట్రాన్స్కో జాఫర్ వల్లి మదనపల్లె కార్యదర్శులు ఇన్చార్జి లుఏజెంట్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైకాపా గ్రామ కమిటీల ఎన్నిక

తొండూరు డిసెంబర్ 09 ప్రభాతవార్త :

వైకాపా మండల అధ్యక్షుడు భూమిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని మల్లెల,సంతకోవ్వరు,బోడివారిపల్లె భూచుపల్లె గ్రామంలో వైకాపా గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిశీలకుడు బండి రామముని రెడ్డి కొప్పల బంగారు మునెయ్య జింకా అశ్వని కుమార్ సర్పంచ్ మార్తల గురుమోహన్ రెడ్డి మాజీ మాజీ ఎంపీటీసీ కొప్పల శివశంకర్ రెడ్డి మదూరు ఎంపీటీసీ శంకర్ తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.



## కోటిసంతకాల సేకరణ సూపర్ సక్సస్

### వైకాపా ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్

మదనపల్లె, డిసెంబర్ 9 ప్రభాతవార్త :



మాట్లాడుతున్న నిస్సార్‌అహ్మద్

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ విధానాన్ని వ్యతిరేకిస్తూ వైకాపా అధిష్టాన పిలుపుమేరకు చేపట్టిన సంతకాల సేకరణ మదనపల్లె నియోజకవర్గంలో 50వేల సంతకాల సేకరణ జరిగిందని నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలు, వార్డుల్లో రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన సంతకాల సేకరణకు విశేష స్పందన లభించిందన్నారు. కూటమి ప్రభుత్వం నిరుపేదలకు వైద్యం, విద్య దూరం చేసిందన్నారు. కోటి సంతకాల సేకరణకు సహకరించిన వైసిపి నాయకులు, కార్యకర్తలకు అయన అభినందనలు తెలిపారు. సంతకాల సేకరణ చేసిన పత్రాలను జిల్లా వైసిపి కార్యాలయంకు తీసుకెళ్ళడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అనూషారెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### మార్కెట్‌యార్డు ఛైర్మెన్ జంగాల శివరామ్

మదనపల్లె, డిసెంబర్ 9 ప్రభాతవార్త :



మాట్లాడుతున్న ఛైర్మెన్

రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తొందని మార్కెట్‌యార్డు ఛైర్మెన్ జంగాల శివరామ్ తెలిపారు. మంగళవారం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, వ్యవసాయ శాఖామంత్రి అచ్చంనాయుడులతో ప్రత్యేక సమావేశం కావడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వారు రైతు సంక్షేమానికి దోహదం చేసే విధంగా రాష్ట్ర రాజదాని అమరావతిలో 200మందికి పైగా ఛైర్మెన్, ఛైర్పర్సన్‌ల సమావేశం నిర్వహించి కీలక నిర్ణయాలు తీసుకొని వాటిని అమలు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి ఇవ్వడం జరిగిందన్నారు. రైతుల కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వైస్‌ఛైర్మెన్ రామిశెట్టి ఆంజినేయులు, డైరెక్టర్లు సుబ్రమణ్యంరెడ్డి, చల్లా నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## హై రిస్క్ గర్భిణీలను గుర్తించండి

బద్వేలు అర్బన్, డిసెంబర్ 9, ప్రభాతవార్త



మండలం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి సురక్షత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రాజేష్ కుమార్, సంజీవిని ప్రైవేట్ హాస్పిటల్ బద్వేల్ స్త్రీ వ్యాధి నిపుణులు శివ లలిత మాట్లాడుతూ ప్రతి గర్భిణీ రక్తహీనత లేకుండా, మంచి బలవద్దకు ఆహారం తీసుకొని సురక్షక కాన్పు కావాలన్నారు. ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కింద ప్రతి మొదటి కాన్పుకు రెండు విడతలగా రూ.5వేలు, ప్రభుత్వాసుపత్రుల్లో కానుకైతే పట్టణము రూ.600 అదే గ్రామీణ ప్రాంతంలో అయితే రూ. వెయ్యి అందిస్తారన్నారు. అనంతరం గర్భిణీలందరికి బద్వేల్ సంజీవిని హాస్పిటల్ యజమాన్యం అల్పాహారము ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ కుమార్ డాక్టర్ శివ లలిత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రావతి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య, విలేజి హెల్త్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విమానాలను పునరుద్ధరించాలి

కడప కార్పొరేషన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:



దేశంలో గత ఆరు రోజులాగా 1200 విమానాలు స్తంభించి ప్రయాణికులకు అంతరాయం ఏర్పడి తీవ్ర ఇబ్బందులకు గురయ్యారనీ వైయస్సార్ సిపి వైద్య విభాగం జిల్లా అధ్యక్షులు డా.నాగార్జున రెడ్డి బాదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో గంధర గోల పరిస్థితి ఏర్పడిందిని, ప్రయాణికులు మానసిక క్షోభకు గురైయ్యారన్నారు. ఇందుకు కేంద్ర పౌర విమానయా శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు బాధ్యత వహిస్తూ రాజీనామా సమర్పించాలని డిమాండ్ చేశారు. మంగళవారం వైసిపి కార్యాలయంలో విలేకరులతో వైసిపి నేత నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ముందస్తు ప్రణాళికలు లేకపోవడం, మధ్యవర్తుల ప్రవేయం, అవినీతి కారణంగానే ఈ దుస్థితి నెలకునిందని ఆరోపించారు. టిడిపి ప్రభుత్వం వైద్య విద్యా వ్యవస్థను కూడా ప్రైవేట్ పరం చేస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించిన వారిపై ఎదురు దాడి చేస్తున్నారని వండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ టియుసి కడప నగర అధ్యక్షులు నంద్యాల నాగరాజు, వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆర్ఎస్‌యు నియోజవర్గ అధ్యక్షుడిగా అశోక్ కుమార్ రెడ్డి

పులివెందుల, డిసెంబర్ 9 ప్రభాతవార్త :



రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ పులివెందుల నియోజవర్గ అధ్యక్షుడిగా అశోక్ కుమార్ రెడ్డినీ ఆర్ఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ నియమించారు. మంగళవారం ప్రధాన కార్యదర్శి అశోక్ అశోక్‌కుమార్‌రెడ్డికి కండువా వేసి అభినందించారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఆర్ఎస్ యు పులివెందుల నియోజకవర్గ అధ్యక్షుడు అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో పులివెందుల నియోజకవర్గం బాధ్యతలు నాకు అప్పగించినందుకు రాష్ట్ర నాయకత్వానికి మరియు జిల్లా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో విద్యారంగ సమస్యల పరిష్కార సాధన కోసం. సంక్షేమ హాస్టల్ లో విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కార సాధన కోసం. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విద్యార్థులకు ఇచ్చిన హామీలు సాధన కోసం నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

## ఉపాధిహామీ పనులు పెంచకపోతే చర్యలు

తంబళ్లపల్లె డిసెంబర్ 9 ప్రభాతవార్త ః

మండలంలో ఉపాధి హామీ పనులు పెంచి కూలీలకు ఉపాధి చూపించకపోతే కఠిన చర్యలు తప్పవని జిల్లా ద్వామా పీడి వెంకటరత్నం క్షేత్ర సహాయకులను హెచ్చరించారు. మంగళవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీలకు సిబ్బందితో సమీక్ష జరిపారు. ఉపాధిలో ఫారం పాండ్స్, కంపోస్ట్ ఫిట్స్, పశువుల షెడ్లు, సోంపిట్సి నిర్దేశిత లక్ష్యాలను అధిగమించాలన్నారు. గతంలో ఇచ్చిన టార్గెట్లను పూర్తి చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ వారంలోపు పనులు ఊపందుకోవాలన్నారు. ఫారం పాండ్స్ , కంపోస్ట్ ఫిట్స్ రైతుల పొలాలతోపాటు ప్రభుత్వ స్థలాలలో పనులు చేపట్టాలన్నారు. జాబ్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని సూచించారు.తొలుత ఆయన కన్నెమడుగు సచివాలయం ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులతో పాటు సిబ్బంది పనితీరు పై సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమీక్షలో ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, ఏవో థామస్ రాజా, డిప్యూటీ ఎంపీడీవో లు ప్రసాద్, మారుతీ కుమార్, ఏపీఓ అంజనప్ప, ఈసీ మహేష్, టెక్నికల్ అసిస్టెంట్లు సుజాత, పుష్ప కుమారి, బాలగంగాధర్, భూదేవి, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.



## టెట్ నుండి మినహాయింపునకు డిమాండ్

రాజంపేట, డిసెంబర్9 ప్రభాతవార్త



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మంగళవారం ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ రాజంపేట సబ్ కలెక్టర్ భావనకు ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి. హరి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి 2010 కి ముందు నియామకం జరిగిన ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని సుప్రీం కోర్టు లో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని, విద్యా హక్కు చట్టం లోని సెక్షన్ 23 కి సవరణ చేయాలని కోరారు. సర్వీస్ లో వున్న ఉపాధ్యాయులు రెండు సంవత్సరాలలోపు టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్,టెట్ పాస్ కావాలని లేకుంటే సర్వీస్ నుండి తొలగించాలని సుప్రీం కోర్టు 2025 సెప్టెంబరు 1న తీర్పు వెలువరించిందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రాస్పెక్టివ్‌గా కాకుండా రెట్రాస్పెక్టివ్‌గా వర్తించే విధంగా ఉన్నందున రాష్ణంలో దాదాపు లక్ష మంది ఉపాధ్యాయుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలనీ కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వం విద్యాహక్కు చట్టంలో తగిన సవరణలు చేయాలన్నారు. అలాగే 2025 జూన్ లో బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ చెంగల్ రాజు, జిల్లా కార్యదర్శిలు వెంకటసుబ్బయ్య,రమణమూర్తి మండల అధ్యక్షులు నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి శివయ్య, ఉపాధ్యాయులు వినోద్ కుమార్, మాధవ్ మూర్తి, వెంకటరమణ, సాంబశివరావు, శివకుమార్, పోలయ్య, సుధాకర్, కృష్ణ, సూర్యారావు, శ్రీనివాసులు, సురేంద్ర వర్మ, సుబ్బరాజు, నాగరాజు,రామన్న, వెంకట రాజు, దుర్గా ప్రసాద్,శ్రీధర్,రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో రోజుకు జరిగిన రిలే దీక్షలు

రాజంపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త




దీక్షకు సంఘీభావం తెలుపుతున్న దృశ్యం

రాజంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవికుమార్ జిల్లా కేంద్రం సాధన కోసం ప్రారంభించిన రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. మంగళవారం దీక్షలలో యువకులు కూర్చున్నారు .రిలే నిరాహార దీక్షలకు విశ్రాంత ప్రిన్సిపల్ ఆకేపాటి రజనీకాంత్ రెడ్డి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ప్రజలు జిల్లా కేంద్రం సాధన కోసం ఆందోళన మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఎక్కడైనా ఉద్యమం బలపడుతుందన్నారు. పాలకులు ప్రజల మనోభావాలు గుర్తించేంతవరకు ఆందోళన అనివార్యమన్నారు. ప్రజా వ్యతిరేకతలు ప్రభుత్వం గుర్తించి రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## సస్యరక్షణ చర్యలపై అవగాహన

పులివెందుల డిసెంబర్ 9 ప్రభాతవార్త :



సస్యరక్షణ చర్యలతో అరటికి వచ్చే సిగటోక ఆకుపచ్చ తెగులును నివారించవచ్చు అని శాస్త్రవేత్త రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం కనంపల్లి, బక్కన్నగారిపల్లి రైతు సేవా కేంద్రంలో అరటి సాగు రైతు సోదరులకు సిగటొక ఆకుమచ్చ తెగులు నివారణ, చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు, గెలల యాజమాన్యంపై రైతు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అరటి పరిశోధనాస్థానం, కొవ్వూరు సీనియర్ ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ రవీంద్ర కుమార్ ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు పి. రవిచంద్ర బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరటిపంటలో వచ్చే తెగులకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వలన అరటి పంట లో సిగటోక ఆకు మచ్చ తెగులు ఉధృతి పెరిగే అవకాశం ఉందని అందువలన మందు పిచికారీ చేసిన తరువాత మాత్రమే తెగులు సోకినా ఆకులను కోసివేయాలని, భూమిలోని తెమను చూసుకొని తోటకు నీరు పెట్టాలని తెలియజేసారు. ప్రస్తుతం వర్షాల తర్వాత యూరియా మరియు పోటాష్‌లను డ్రిప్‌లో పంపించాలని తెలియజేసారు.

## బిజెపి రాష్ట్ర ఓబిసి ట్రెజరర్‌గా రామదాస్

ములకలచెరువు, డిసెంబర్9, ప్రభాతవార్త:




భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబిసి ట్రెజరర్‌గా ములకలచెరువు చెందిన సరస్వతీ స్కూల్ యజమాని రామదాసును నియమించారు. ఇతన్ని రాష్ట్ర బిజెపి ఓబిసి రంగోల గోపి శ్రీనివాసులు నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాందాస్ మాట్లాడుతూ తనకు ఈ పదవి ఇచ్చిన శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. మంగళవారం ఆయన మిత్రులు ఆయన్ను పూలమాలలతో దుశ్యాలతో సత్కరించారు. అనంతరం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విందులో పలువురు ప్రముఖులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కోసం నిధులు

కడప కార్పొరేషన్ డిసెంబర్ 9 ప్రభాతవార్త:

కడప నగరంలో ఉన్న బిసి భవనమనకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనా కోసం రూ.25 లక్షలు మంజూరు అయినట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తాల లింగమూర్తి, వర్కింగ్ ప్రసిడెంట్ గోవింద్ నాగరాజు, అధ్యక్షులు గురుస్వామి తెలిపారు. జిల్లా కలెక్టర్‌కు నిధుల మంజూరుకు సంబంధించి పత్రం అందిందన్నారు. మంగళవారం కడపలో వారు మాట్లాడుతూ నిధులు మంజూరుకు సహాయ సహకారాలు అందించిన కడప జిల్లా బిసి సంక్షేమ సన్నఘ అభ్యర్తన మేరకు, ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ సూచనతో ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బొర్రా రామాంజనేయులు, భాస్కర్ యాదవ్, పుల్లయ్యలకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ములూకాని త్రివిక్రమ్, జిల్లా ఉపాధ్యక్షులు రెళ్ల ముని రత్నం గౌడ్,ఆర్ల గంగయ, గౌరవ సలహా దారులు సుంకేసుల ఖాదర్ భాష, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు కల్యా సుధాకర్, కోశాధికారి మునుబోలు శ్రీనివాసులు, నగర కమిటీ అధ్యక్షులు నరసింహ నగర కమిటీ ప్రధాన కార్యదర్శి గొడుగు హరికుమార్, నగర కమిటీ ఉపాధ్యక్షులు సురేంద్ర, యువజన అధ్యక్షులుసునీల్ జయంత్ పాల్గొన్నారు.

## మహిళా పోలీస్‌లతో ఎస్సై సమావేశం

రామసముద్రం డిసెంబర్ 9 ప్రభాతవార్త

మండలంలోని పలు సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ లతో ఎస్సై మంగళవారం సమావేశం నిర్వహించారు. ఎస్సై మహిళా పోలీస్ లతో మాట్లాడుతూ ఈ స్టేషన్ నుకు బదిలీ పై వచ్చానని మీరు సహాయ సహకారాలు అందించాలని వారికి తెలియజేసారు. ముఖ్యంగా గ్రామల్లో మహిళల భద్రత, వేధింపులపై సమీక్షించారు. గ్రామాల్లో ఏవైనా పిర్యాదులు వస్తే, ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని ఆదేశించారు.సేవా భావంతో పనిచేస్తే ప్రజల్లో పోలీస్‌లపై నమ్మకం పెరుగుతుందన్నారు. సమావేశంలో కప్యూటర్ ఆపరేటర్ జ్యోతి, మహిళా పోలీస్‌లు పాల్గొన్నారు.



# ప్రైవేటీకరణతో దేశీయ విమానాల దుస్థితే మెడికల్ కాలేజీలకు పడుతుంది

**మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు డిసెంబర్ 9 ప్రభాతవార్త**

ప్రభుత్వం నడిపే సంస్థలను ప్రైవేటీకరణ చేయడంతో దేశీయ విమానాల దుస్థితే రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలకు ఏర్పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విరమించుకోవాలని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో దేశి విమానయానం ఇండిగో సంస్థకు అనుమతులు ఇవ్వడంతోనే ప్రజలకు ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. ఇది ప్రభుత్వంలోని పెద్దలందరికి సంబంధించిన అంశమని చెప్పారు. ఇంతటి ఘోర తప్పిదానికి కారణమైన విమానయాన శాఖమంత్రి కింజారపు రామ్మోహన్నాయుడు తన పదవికి రాజీనామా చేయాలని కోరారు. ప్రస్తుత సంఘటనతో దేశానికి సంబంధించి మర్యాద, పరువు ప్రపంచ వ్యాప్తంగా పోయాయన్నారు. కేవలం ఇండిగో సంస్థకు 60 నుంచి 70 శాతం విమానాలను అప్పగించడం, మిగతా 30 నుంచి 40 శాతం మాత్రమే ఇతర సంస్థలకు అప్పగించడం వల్ల ఈ సంఘటన జరిగిందన్నారు. ప్రభుత్వమే విమానాలను నడిపితే ఏ సమస్య లేదని, ప్రభుత్వం నడపకుండా ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం, అది కూడా ఒకే సంస్థకు ఎక్కువ శాతం అప్పగించడం వల్ల ఈ పరిస్థితి దాపురించిందన్నారు. గత పది రోజులుగా హైదరాబాద్ నుంచి ఢిల్లీ, ముంబై లాంటి ప్రాంతాలకు వెళ్లడానికి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎయిర్పోర్టులు ప్రొద్దుటూరు బస్టాండ్, ఎర్రగుంట్ల, రేణిగుంట రైల్వే స్టేషన్లలా మారిపోయాయని తెలిపారు. రోజుల తరబడి ఎయిర్పోర్టులలో కాపలా ఉండాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. మరో దేశంలో మరణించిన తన భర్త మృతదేహాన్ని ఇండియాకు తీసుకురావడానికి ఓ మహిళ పడిన ఆవేదనను ప్రజలంతా తిలకించారన్నారు. దిక్కుతోచని పరిస్థితిలో రెండు రోజులు శవపేటికతో ఎయిరోపోర్టులో రెండు రోజులు గడిపిందన్నారు. విమానం లేని కారణంగా నూతన వధూవరులు ఆన్లైన్లోవివాహం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వ్యాపారం ద్రోహ చింతన అన్న చందాన ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తే పరిస్థితి ఇలానే ఉంటుందన్నారు. ఇండిగో సంస్థ ఇంకా 2వేల మంది పైలెట్లను అదనంగా నియమించాల్సి ఉండగా కేవలం 900 మందితో నడుపుతూ కాలం నెట్టుకొస్తోందన్నారు. ఈ కారణంగానే ప్రయాణికుల ప్రాణాలకు భద్రత లేకుండా పోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం సిబ్బందిని పెంచాలని ఆదేశించినా ఇండిగో ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో కూడా ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్పరం చేస్తే భవిష్యత్తులో పరిస్థితి ఇండిగో సంస్థలాగే ఉంటుందని రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. మెడికల్ కళాశాలలను ప్రైవేట్పరం చేయొద్దని, అలా చేస్తే విద్యలో నాణ్యత ఉండదని, విద్యార్థులపై ఫీజుల భారం పడుతుందని, సరైన వైద్య సేవలు అందించలేరని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల ఉద్యమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించాల్సి వస్తే ప్రజలు లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని, మెడికల్ సీట్లకు కోట్ల రూపాయలు వెచ్చించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంబంధించి ఇప్పటి వరకు లక్షా 400 సంతకాలను పూర్తి చేయడం జరిగిందని, బుధవారం ఈ పుస్తకాలను ర్యాలీగా వెళ్లి జిల్లా పార్టీ కార్యాలయానికి అందజేస్తామన్నారు. వాటిని ఈ నె15వ తేదీన అమరావతికి తీసుకెళ్లి 16, 17 తేదీల్లో అపాయింట్మెంట్ తీసుకుని జగన్ గవర్నర్ను కలుస్తారన్నారు. అప్పటికైనా చంద్రబాబు బుద్ధిమారి ప్రైవేట్ మెడికల్ కాలేజీల నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటారని ఆశిస్తున్నామన్నారు. ఇది ఇలా ఉండగా జాతీయ మీడియా విమానయాన శాఖకు సంబంధించిన అంశంపై అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ పరిశీలిస్తున్నారని చెప్పడాన్ని రాచమల్లు ఎద్దేవా చేశారు. ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరిన చందంగా రాష్ట్రంలో విద్యాశాఖకు సంబంధించిన సమస్యలను పరిష్కరించలేకపోవడంతో విద్యార్థులు, యాజమాన్యాలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రానికి సంబంధించిన మంత్రి విమానయాన శాఖ మంత్రి ఎలా పరిశీలిస్తారని జాతీయ మీడియా అడిగిన ప్రశ్నకు టీడీపీ అన్ని మూసుకుని కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పూర్వం లాల్ బహుదూర్ శాస్త్రి లాంటివారిని స్ఫూర్తిగా తీసుకుని విమానయాన శాఖలో జరిగిన నష్టానికి మంత్రి కింజారపు రామ్మోహన్నాయుడు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే ఈ సమస్యను సరిదిద్దాలని కోరారు. ఈ. సమావేశంలో మాజీ సర్పంచ్ కె.దేవీప్రసాదరెడ్డి, మాజీ కౌన్సిలర్ పిట్టా భద్రమ్మ, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి, కోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షురాలు గజ్జల కళావతి, మాజీ వార్డు మెంబర్ గోకుల మేరి పాల్గొన్నారు.

# పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న తహశీల్దార్ శివకుమార్

**పీలేరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త:**

పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని తహశీల్దార్ ఎం. శివకుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తిరుపతి రోడ్డు మార్గంలోని ఏపీ బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులో ముఖాముఖి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. పదో తరగతిలో చదువులో వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు ప్రతి రోజూ మెనూ ప్రకారం భోజనం ఇవ్వాలన్నారు. పాఠశాలలో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తెస్తే సమస్యలు పరిష్కరిస్తామన్నారు.. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వా మురగయ్య, ప్రిన్సిపాల్ లోకేశ్వరి, వీఆర్వో హేమంత్త నాయక్ దితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోందిలో రైతులకు సూచనలు

**పెండ్లిమర్రి, డిసెంబరు 9, ప్రభాతవార్త:**



మండలం చౌటపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ లక్ష్మి మాధవి ఏవో సుమంత్రెడ్డిలు పాల్గొన్ని రైతులకు సూచనలు, సలహాలు అందించారు. మినుము పంట, నువ్వుల పంట తదితర పంటలను పరిశీలించారు. అలాగే రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులు పాటించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో గంగాధర్రెడ్డి, వేణు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనను అందించడమే లక్ష్యం

**టిడిపి యువనాయకులు మోర్యారెడ్డి**



**రాయచోటి డిసెంబర్ 9 ప్రభాతవార్త**

పట్టణంలో ప్రతి సమస్యను పరిష్కరించి ప్రజలకు సుపరిపాలనను అందించడమే మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రధాన లక్ష్యమని, కుక్కల బెడద నుండి ప్రజలకు, పిల్లలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు మంగళవారం టీడీపీ యువనాయకులు మంత్రి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు మోర్యా రెడ్డి కోరారు. రాయచోటి పట్టణంలో పలు వార్డులలో మున్సిపల్ అధికారులు, సచివాలయం సిబ్బందితో పాటు టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలీ, టిడిపి శ్రేణులతో కలిసి మోర్యా రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, శానిటేషన్, వెలిగల్లు నీరు తదితర సమస్యలను వారికి ప్రజలు విన్నవించారు. పట్టణంలో నెలకొన్న ప్రతి సమస్యకు త్వరలోనే పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా చెత్తను రోడ్ల పై వేయకుండా అధికారులు ఏర్పాటు చేసిన చెత్తకుండిలలో వేసి పట్టణ పరిశుభ్రతంగ సహకరించాలని కోరారు. రోడ్లు, డ్రైనేజీ, వెలిగల్లు నీటి సరఫరాలో భవిష్యత్తులో సమస్యలు లేకుండా చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మెన్ మహ్మద్ లక్కిరెడ్డి పల్లి టిడిపి మండల అధ్యక్షులు యనమల మదన్ మోహన్, చెన్నాకృష్ణ రెడ్డి, దుద్యాల విష్ణువర్ధన్ రెడ్డి శివారెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నియమాలు పాటించడంతో ప్రమాదాలకు దూరం




**బద్వేలు డిసెంబర్ 9 ప్రభాతవార్త**

రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చుని వీరారెడ్డి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓ మహేష్ అన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్3 కార్యక్రమంలో భాగంగా వాలంటీర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పెషల్ క్యాంపులో భాగంగా ఐదవ రోజు తెలుగుగంగా కాలనీలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల మహేష్ మాట్లాడుతూ ప్రాణం చాలా విలువైనది రహదారి నిబంధనలు పాటించకుండా అతి వేగంగా వాహనాలు నడపడం వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అందువలన రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలను అరికడదాం అన్నారు. తరువాత పోలీస్ కాన్స్టేబుల్ ప్రసన్న కుమార్ వివిధ రకాల రహదారి నియమనిభంధలను గురించి క్షుణ్ణంగా వివరించారు. యువకులు ప్రస్తుతం ఎక్కువగా వినియోగించేది ద్విచక్ర వాహనాలు కనుక ఖచ్చితంగా హెల్మెట్(రస్త్రాణం)ధరించవలేనని, ట్రాఫిక్లో నిబంధనలను ఉల్లంగించి మోటార్ వాహనాలు నడపడం వలన ఎదురయ్యే సమస్యలు, పొంచివున్న ప్రమాదాలు, మరియు జరిమానాల గురించి స్పష్టంగా వివరించారు.

# పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పడండి



**బద్వేలు అర్బన్, డిసెంబర్ 9 , ప్రభాతవార్త**

మొండి బకాయిదారులు పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. పట్టణంలో టాప్ 100 మొండి బకాయిదారుల జాబితా బహిరంగ ప్రదేశాల్లో, కూడళ్ళలో త్వరలో ప్రదర్శన చేయడం జరుగుతుందని బకాయిదారులకు హెచ్చరించడం జరిగింది. యజమానులు అందుబాటులో లేకపోతే అద్దెదారులకు నోటీసులు అందజేస్తామన్నారు. పన్నులు చెల్లించడం వల్ల పట్టణంలో రోడ్లు, శానిటేషన్, వీధి దీపాలు వంటి సేవలు మెరుగుపరిచేందుకు తోడ్పడతాయన్నారు. ఏళ్ళ తరబడి బకాయిలు ఉన్న పన్ను ఎగవేతదారులు తక్షణమే పన్నులు చెల్లించచేయక పోతే వ్యాపార సముదాయాలు సీజ్ చేస్తామన్నారు. తొలుత డిస్ట్రెస్ వారెంట్లు – అనంతరం జప్తు ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. పన్నుల వసూళ్లకు సిబ్బంది తో 23 టీమ్ లు ఏర్పాటు చేయడం జరిగింది. సిబ్బంది అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

# జాతీయ స్థాయి పోటీలకు సుండుపల్లె విద్యార్థులు





**సుండుపల్లె, డిసెంబర్ 09,ప్రభాతవార్త :**

ఎస్జిఎఫ్ఐ జాతీయ స్థాయిలో నిర్వహించే బేస్ బాల్, సాఫ్ట్ బాల్ క్రీడలకు మండల కేంద్రమైన సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. ముగ్గురు విద్యార్థులు ఢిల్లీ, మహారాష్ట్ర రాష్ట్రంలోని నాగపూర్లో జరిగే ఎస్జిఎఫ్ఐ జాతీయ స్థాయి బేస్బాల్, సాఫ్ట్బాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ క్రీడా జట్లకు ఎంపికయ్యారు. చిత్తూరు జిల్లా పలమనేరులోని జిల్లా పరిషత్ ఉర్దు ఉన్నత పాఠశాల లో గత నెల 29నుంచి ఈనెల ఒకటవ తేదివరకు జరిగిన అండర్ 14 బేస్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న కోసిక నాగ చైతన్య, గుంటూరు జిల్లా చుండూరు మండలం మోదకూరు వేమన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఈనెల 6నుంచి 8వతేది వరకు జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 19బాలుర, బాలికల సాఫ్ట్ బాల్ పోటీలలో సుండుపల్లె ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు తమ సత్తా చాటి జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీలకు రాష్ట్ర జట్లకు ఎంపికయ్యారు. సాఫ్ట్ బాల్ అండర్ 19బాలికల విభాగంలో సుండుపల్లె జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బాలికల విభాగంలో నంద్యాల బేబి బాలుర విభాగంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కె వెంకటేశ్వర్లు రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల రాష్ట్ర జట్టులో స్థానం దక్కించుకున్నారు. ఈ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో వివిధ జిల్లాల మధ్య జరిగిన పోటీలలో సత్తా చాటి బెస్ట్ క్యాచర్ ఆఫ్ద టోర్నమెంట్గా వెంకటేశ్వర్లు ఎంపికయినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాధారాణి తెలిపారు. అండర్ 14, అండర్ 19 బేస్ బాల్, సాఫ్ట్ బాల్ జిల్లా రాష్ట్ర స్థాయి పోటీలు, సెలెక్షన్స్ లలో నాగ చైతన్య, నంద్యాల బేబి, వెంకటేశ్వర్లు ఉత్తమ ప్రతిభ కనబరచి జట్ల ఎంపికలో కీలకమైన సెలెక్టర్లను ఆకట్టుకుని జాతీయ పోటీలకు ఎంపిక కావడం గమనార్హం.

# ఔషధ నియంత్రణ తనిఖీ కేంద్రం ప్రారంభం

**వర్చువల్ గా ప్రారంభించిన మంత్రి సత్య కుమార్**



**మదనపల్లె క్రైమ్ డిసెంబర్ 9 ప్రభాతవార్త**

మదనపల్లె పట్టణం, స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఔషధ నియంత్రణ తనిఖీ కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 9 ఔషద నియంత్రణ తనిఖీ కేంద్రాలు, 2 ల్యాబ్ లను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ విజయవాడ నుంచి వర్చువల్ గా ప్రారంభించారు. మదనపల్లె ఔషధ నియంత్రణ తనిఖీ కార్యాలయం ప్రారంభోత్సవంలో ఇన్చార్జి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కవిత, డ్రగ్స్ నియంత్రణ కేంద్రం అడిషనల్ డైరెక్టర్ షేక్ ఆశా, మదనపల్లె డ్రగ్ ఇన్స్పెక్టర్ దాదా కళందర్, అనంతపురం డ్రగ్ ఇన్స్పెక్టర్ కేశవరెడ్డిలు హాజరయ్యారు. ఉదయం మంత్రి వర్చువల్ గా ప్రారంభించిన సమయంలో శిలాఫలకం వద్ద ఔషద తనిఖీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ భాష అందుబాటులో లేని కారణంగా, మంత్రి రాష్ట్రమంత కార్యాలయాలను ప్రారంభించిన నేపథ్యంలో ఇక్కడ కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. మరోసారి ఎమ్మెల్యే చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె మెడికల్ స్టోర్స్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా సెక్రెటరీ, మదనపల్లె అధ్యక్షులు భూషణ్ గుప్త, మదనపల్లె సెక్రెటరీ శ్రీధర్, కోశాధికారి బాలాజి, సభ్యులు మురళి, సత్య ప్రసాద్ లు పాల్గొన్నారు.

# అనాధ శవానికి ఎస్ఐ అంత్యక్రియలు

**ములకలచెరువు, డిసెంబర్9, ప్రభాతవార్త:**



గత 20 సంవత్సరాలు గా 60 సంవత్సరాల వృద్ధుడు భిక్షాటన చేసుకుంటూ స్థానిక కేజీఎన్ కళ్యాణ మండపం సమీపంలో ఓ మామిడి తోట వద్ద సేద తీరేవాడు. అయితే మంగళవారం చలి తీవ్రత తట్టుకోలేక మరణించాడు. ఇది గమనించిన ఇటికలు ఫ్యాక్టరీ యజమాని కోనంగ శ్రీనివాసులు స్థానిక ఎస్సై నరసింహుడుకు సమాచారం ఇచ్చారు. ఎస్సై మానవతా దృక్పథంతో స్పందించి ఆ అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు ఎవరైనా మరణిస్తే సాంప్రదాయబద్ధంగా ఏ విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తారు ఆ విధంగా ఆ శవానికి నీళ్లు పోసి తెల్ల బట్ట తీసుకువచ్చి పాడి కట్టి బ్యాండ్ మేళాలతో బాణసంచా పేల్చి పూలమాలలతో సత్కరించి పాడిన మోసుకుంటూ గుంత వద్దకు తీసుకువెళ్లి దహన క్రియలు నిర్వహించాడు. అతనికి తోడుగా ములకలచెరువు చెందిన యువత తమ వంతు సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, కృష్ణమూర్తి, ముస్తఫా, విజయ్, హరీష్, బాబాజాన్, యువత విష్ణువర్ధన్, మస్తాన్, పండు, హరినాథ్, జహీర్ పాల్గొన్నారు.

# అమ్మవారి శాలను దర్శించిన హంపి పీఠాధిపతి

**దువ్వూరు, డిసెంబర్ 09, ప్రభాతవార్త:**



దువ్వూరులోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని మంగళవారం హంపి పీఠాధిపతి శ్రీ విరుపాక్ష విద్యానంద స్వామి దర్శించారు. ఈ సందర్భంగా దువ్వూరు అమ్మవారి శాలలో అమ్మవారి విగ్రహాన్ని దర్శించుకుని, విగ్రహా అలంకరణ తదితర వాటిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హంపి పిఠాధిపతిని మండలంలోని ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. అలాగే పూజలు, అభిషేకాలు జరిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఆరవీటి సుబ్బారావు, లింగం పట్టాభిరామయ్య, రవి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో

# విజయం సాధించిన వారికి బహుమతులు

**కడప క్రైం, డిసెంబరు 9, ప్రభాతవార్త:**

జిల్లా పోలీసు కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో పోలీసు శాఖకు మరియు పోలీసు శాఖేతర విద్యార్థులకు పోలీసు సిబ్బంది మొత్తం 18 మందికి బహుమతులు అందించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం–2025 సందర్భంగా వ్యాసరచన వకృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. వ్యాసరచన పోటీలలో స్కూలు విభాగంలో వెంకట రాజనందిని, కె.రవిచరణ్, విజ్ఞేతలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. అలాగే వకృత్వ కళాశాల విభాగంలో విజయకుమారి, రోషిణి, హర్షవర్ధన్లు నిలిచారు. పోలీసు కుటుంబాల విద్యార్థులు వ్యాసరచన పోటీలలో మనస్వి, సుష్మిత, గురుపూజితలు నిలిచారు. వకృత్వ పోటీలో మనస్వి, గురుపూజిత, తేజవర్షలు సాధించారు. పోలీసు సిబ్బంది వ్యాసరచన పోటీలలో డి.శ్రీనివాసులు, రాజమోహన్రెడ్డి, చిన్న సుబ్బయ్యలు గెలుపొందారు. వకృత్వ పోటీలో రామకృష్ణ, శ్రీనివాసులు, శ్రీహరిలు బహుమతులు పొందారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ రమణయ్య, పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్, శివరాముడు, ఆర్ఎస్సై వెంకటేశ్వర్లు, విద్యార్థిని, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# రైతుకు రక్షణ పంటల భీమా




**దువ్వూరు, డిసెంబర్ 09, ప్రభాతవార్త:**

రబీలో వివిధ రకాల పంటలు సాగు చేసే రైతులకు పంటల బీమా రక్షణ కవచం వంటిదని మండల వ్యవసాయ అధికారి అమర్ నాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కానగూడూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ రబి సీజన్కుగాను పంటల బీమా కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని దీనిని వినియోగించుకోవాలన్నారు. సచివాలయం వద్దకు వెళ్లి వ్యవసాయ సహాయకుని ధ్రువీకరణ పత్రం పొంది మీ సేవలో నమోదు చేసుకోవాలన్నారు. అలాగే గ్రామంలో సాగు చేసిన వివిధ రకాల పంటలను పరిశీలించి సూచనలు అందజేశారు. అలాగే కేసీ కెనాల్ కింద వరి దిగుబడులు వచ్చిన తర్వాత వరి ధాన్యం కొనుగోలు చేసుకునేందుకు కొనుగోలు కేంద్రాలు కూడా ఉన్నాయని అందులో దువ్వూరులో కూడా ఏర్పాటు చేశామన్నారు. రైతులు తమ ధాన్యాన్ని శాంపిల్స్ తీసుకొని వచ్చి తమ పేరు నమోదు చేసుకోవచ్చన్నారు. తేమ శాతం, అన్ని చూసి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ రాష్ట్ర సోషల్ మీడియా విభాగం

# జనరల్ సెక్రటరీ రమేష్బాబు

**బద్వేలు అర్బన్, డిసెంబర్ 9 , ప్రభాతవార్త::**





బద్వేలు పట్టణంలో వైఎస్సార్సీపీ తరపున అనేక సంవత్సరాలుగా సేవలందిస్తున్న కనిశెట్టి రమేష్బాబు నియమితులయ్యారు. ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధ, వైఎస్సార్సీపీ మున్సిపల్ అధ్యక్షులు సుందరరామిరెడ్డిల సహకారంతో వైఎస్సార్సీపీ రాష్ట్ర సోషల్ మీడియా విభాగం జనరల్ సెక్రటరీ రమేష్బాబును నియమించడం జరిగింది. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డిని ప్రత్యేకంగా ఆయనను శాలువా, పూలమాలలతో సత్కరించారు. అనంతరం కనిశెట్టి రమేష్బాబు మాట్లాడుతూ నన్ను రాష్ట్ర సోషల్ మీడియా విభాగం తరపున ఇంతగొప్ప బాధ్యతలు అప్పగించినందునకు తనవంతు బాధ్యతగా పార్టీ బలోపేతానికి కృషిచేస్తామన్నారు. పార్టీ ఆశయాలు, నాయకత్వం చూపుతున్న దారిలో పూర్తిస్థాయి బాధ్యతతో పనిచేసి నాకు అప్పగించిన బాధ్యతను మరింత ప్రతిష్టాత్మకంగా నిలబెట్టేందుకు కృషిచేస్తానన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సుందరరామిరెడ్డి, 6వ వార్డు నాయకులు సుదర్శన్, 8వ వార్డు నాయకులు భార్గవ్, 34వ వార్డు మెయిన్ బజార్ మునిగ గోవిందు, అమ్మవారిశాల శ్రీను పార్టీ నాయకులు మేథాహల్ భార్గవ్, చుండూరు సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# అనధికార లేవుట్లను క్రమబద్ధీకరించుకోండి

**పికేఎం ఉడా చైర్మెన్ డాక్టర్ సురేష్బాబు**

**మదనపల్లె, డిసెంబర్ 9 ప్రభాతవార్త :**



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మెన్

ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ స్కీమ్ పథకం కింద అనధికార లేవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోవాలంటూ పికేఎం ఉడా చైర్మెన్ డాక్టర్ బిఆర్.సురేష్బాబు తెలిపారు. మంగళవారం పట్టణంలోని పికెఎం ఉడా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చైర్మెన్ మాట్లాడుతూ ప్రభుత్వం అనధికార లేవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ఎల్ఆర్ఎస్ స్కీమ్, అదే విధంగా అక్రమ భవన నిర్మాణాలను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు బిపిఎస్ స్కీమ్ను ప్రవేశపెట్టిందన్నారు. అనధికార లేవుట్లలో ఉన్న ప్లాట్లు గత జూన్ 30లోపు రిజిస్టేషన్ జరిగి ఉండాలని క్రమబద్ధీకరణకు ఎల్ఆర్ఎస్ కింద ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకొని రుసుంలో 50శాతం కనీసం రూ.10వేలు చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. వచ్చే ఏడాది జనవరి 23లోపల అక్రమ లేవుట్లు అన్నీ క్రమబద్ధీకరణ చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ గడువును రియల్టర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్లాట్లు కొనుగోలు చేసిన వారు కూడా రెగ్యులర్ చేసుకోవాల్సిందిగా సూచించారు. క్రమబద్ధీకరణ చేసుకొన్న లేవుట్లలో భవనాలు నిర్మించుకుంటే బ్యాంకు రుణ సౌకర్యాలు, చట్టపరమైన భద్రత ఉంటుందన్నారు. బిపిఎస్ స్కీమ్లో కూడా అక్రమ భవన నిర్మాణ దారులు ఆన్లైన్లో ధరఖాస్తులు చేసుకొని రూ.10వేలు రిజిస్టేషన్ రుసుం చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. ఉడా పరిధిలో ఉన్న అక్రమ లేవట్ల దారులు రెగ్యులర్ చేసుకోకపోతే నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో టౌన్బ్యాంకు చైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, మున్సిపల్ కమీషనర్ ప్రమీల, ఉడా సెక్రటరీ పిఆర్.మనోహర్, కుప్పం మున్సిపల్ చైర్మెన్ శెల్వం, ఉడా ఉద్యోగులు సంధ్యారాణి, మధు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్పస్వామి గ్రామోత్సవం

**బద్వేలు అర్బన్, డిసెంబర్9 (ప్రభాతవార్త) :**

పట్టణంలోని తెలుగుగంగ కాలనీ సమీపంలో గల దత్త సాయి బాబా ఆలయ ప్రాంగణంలో వెలసిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 11వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం నుండి శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ లక్ష్మీదేవి సమేత అనంత పద్మనాభ స్వామి, శ్రీ పార్వతీదేవి సమేత ఓంకారేశ్వర స్వాములతో సపరివారముగా గ్రామోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామోత్సవం వెంబడి జిల్లా స్థాయిలో మరెక్కడా లేని విధంగా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకునే విధంగా నిలిచాయి. అయ్యప్ప స్వామి గ్రామోత్సవం వెంబడి పట్టణ, పరిసర ప్రాంతాల నుండి విశేష సంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణుఘోషలతో గ్రామోత్సవం మార్మోగింది. అయ్యప్ప స్వామికి అడుగడుగునా భక్తాదులు నీళ్ళ బిందెతో వారు పోసి స్వామివారికి ఘన స్వాగతం పలుకుతూ కాయా కర్పూరం సమర్పించుకొని భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. గ్రామోత్సవంలో ఒక్కసారిగా వర్షం రావడంతో వెంటనే ఆలయ వ్యవస్థాపకులు, రిటైర్డ్ ఆర్ అండ్ బి సిఈ భూమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గ్రామోత్సవ కార్యక్రమంలో ఎక్కడ ఎటువంటి ఆటంకం కలగకుండా అయ్యప్ప భక్తులు ప్రత్యేక భజనలతో అంగరంగ వైభవంగా మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారులలో గ్రామోత్సవ కార్యక్రమం చేపట్టారు. భక్తాదులందరికీ వివిధ రకాల ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు. అలాగే స్వామివారి గ్రామోత్సవం వెంబడి అద్భుతమైన అయ్యప్ప భక్తి గీతాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జిల్లా స్థాయిలో అయ్యప్ప స్వామి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించడం పట్ల పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకొని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంఆర్ ఎఫ్ టైర్స్ రమణారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, తుమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య, రామిరెడ్డి సుధాకర్ రెడ్డి వంకెల పోలిరెడ్డి, అరవ శ్రీనివాసులు, నరేంద్ర, వెంకటసుబ్బయ్య స్వామి తో పాటు పలువురు అయ్యప్పస్వామి భక్తులు భారీఎ ఎత్తున పాల్గొన్నారు.



